**ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే...**

టాకింగ్ పాయింట్స్

- **ఆర్థిక వ్యవస్థ:** ఒక రాష్ట్రం పనితీరు ఎలా ఉందో తెలుసుకోవాలంటే ఆ రాష్ట్రం యొక్క ఆర్థిక వ్యవస్థని చూస్తే చాలు. ఒక రాష్ట్రం యొక్క ఆర్థిక వ్యవస్థ పనితీరు సరిగ్గా ఉందా లేదా? అని తెలుసుకోవడానికి రెండు కొలమానాలు ఉన్నాయి. మొదటిది GSDP వృద్ధి రేటు, రెండోది తలసరి ఆదాయం.
    - చంద్రబాబుని 2019లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు చిత్తుగా ఓడించి ఇంటికి పంపినప్పుడు, మన రాష్ట్రం **GSDP వృద్ధి రేటులో దేశంలో 22వ స్థానంలో ఉంది.** అదే, జగనన్న వచ్చాక 2021-22లో RBI రిపోర్టు ప్రకారం ఆంధ్రప్రదేశ్ ఎక్కడ ఉందో తెలుసా? **దేశంలో నంబర్ 1 స్థానంలో ఉంది.**

    - 2019లో ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయంలో **దేశంలో 17వ స్థానంలో ఉంది.** అదే, ఇప్పుడు దేశంలోని మొదటి 10 రాష్ట్రాలలో ఒకటిగా ఉంది. ఇక, తలసరి ఆదాయంలో **ఆంధ్రప్రదేశ్ 9వ స్థానంలో ఉంది.**

    - ప్రభుత్వ ఉద్యోగాలు - చంద్రబాబు తన 5 ఏళ్ల పాలనలో ఇచ్చిన మొత్తం ప్రభుత్వ ఉద్యోగాలు కేవలం 34,108. జగనన్న ప్రభుత్వం **ఇప్పటివరకు 4,93,000 ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించింది.** అందులో పర్మినెంట్ ఉద్యోగాలు 2,13,662.

- **వ్యవసాయం:** మన రాష్ట్రం వ్యవసాయ ఆధారిత రాష్ట్రం. ఆంధ్రప్రదేశ్ లో 62% జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. 2019లో, అంటే చంద్రబాబు పాలనలో **ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం వృద్ధిలో 27వ స్థానంలో ఉంది.** ఇది దేశంలోనే చివరి స్థానం. ఈ రంగంలో -6.5% ప్రతికూల వృద్ధి రేటు నమోదైంది. అదే నేడు జగనన్న ప్రభుత్వంలో **ఆంధ్రప్రదేశ్ 8.2శాతం వృద్ధి రేటుతో దేశంలో 6వ స్థానంలో ఉంది.** ఇదొక ఆర్థిక విప్లవం. మన ఆర్థిక వ్యవస్థ

బాగుందని చెప్పడానికి నిదర్శనం. జగనన్న పాలనలో ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధిలో దూసుకుపోతుందనడానికి ఇంతకంటే నిదర్శనం ఇంకేం కావాలి.

- **పరిశ్రమలు:** ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల వృద్ధి అత్యల్ప స్థాయికి చేరుకుందని ఎల్లో మీడియా తప్పుడు ప్రచారం చేయడానికి చేయని ప్రయత్నం లేదు. అసలు నిజం ఏంటంటే:-

  - రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకారం, 2019లో అంటే చంద్రబాబు హయాంలో పరిశ్రమల వృద్ధి రేటులో ఆంధ్రప్రదేశ్ **దేశంలో 22వ స్థానంలో ఉంది**. నేడు (2021-2022), జగనన్న ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ **దేశంలో 3వ స్థానంలో** ఉంది.

  - **ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్:** ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో (2019-2020 మరియు 2020-2021) ఆంధ్రప్రదేశ్ **వరుసగా రెండు సంవత్సరాలుగా నవంబర్ 1 స్థానంలో** నిలిచింది.

  - టీడీపీ ప్రభుత్వ హయాంలో 2014-2019 వరకు రాష్ట్రవ్యాప్తంగా 37,956 కొత్త MSMEలు మాత్రమే స్థాపించబడ్డాయి. అదే జగనన్న ప్రభుత్వంలో గత నాలుగేళ్లలో **కొత్త MSMEల సంఖ్య 6 రెట్లు పెరిగి 2.5 లక్షలకు పెరిగింది**. ఇప్పుడు మన రాష్ట్రంలో ఉన్న **ఈ MSMEలు 16.57 లక్షల మందికి ఉపాధిని కల్పిస్తున్నాయి.**

  - జగనన్న హయాంలో **మైక్రోసాఫ్ట్, జిందాల్, రిలయన్స్, అదానీ, లారస్ సింథసిస్, టిసిఎస్, ఇన్ఫోసిస్, హీరో మోటోకార్ప్, యోకోహామా, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, గ్రీన్‌కో ఎనర్జీ** మొదలైన దిగ్గజ పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టి తమ వ్యాపారాన్ని విస్తరించడంతోపాటు భారీ స్థాయిలో ఉపాధిని కల్పించాయి.

- **విద్య:** అధికారంలోకి వచ్చిన తర్వాత  మన జగనన్న ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని గవర్నమెంట్ స్కూళ్ల రూపురేఖలను పూర్తిగా మార్చడానికి సుమారు **రూ. 11,700 కోట్లు ఖర్చు** చేసింది. ఇప్పటివరకు **ఈ నాలుగేళ్లలో 38,059 స్కూళ్లను పునరుద్ధరణ చేసింది.**

    - దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా జగనన్న ప్రభుత్వం 60,000 ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్‌లు(IFP), 10,000 స్మార్ట్ టీవీలను ఇన్‌స్టాల్ చేసి తరగతి గదులను డిజిటల్ లెర్నింగ్ స్పేస్‌లుగా మార్చింది. విద్యార్థులకు 5.8 లక్షల బైజూస్ టాబ్లెట్‌లను అందించింది.

    - టీడీపీ ప్రభుత్వం నాణ్యమైన విద్య, ఇంగ్లీష్ మీడియం డబ్బున్ని వాళ్ల పిల్లలకే పరిమితం చేస్తే... జగనన్న ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని గవర్నమెంట్ స్కూళ్లలో ఇంగ్లీషు మీడియం విద్యను అందుబాటులోకి తెచ్చింది. దీని ఫలితంగానే మన ఆంధ్రప్రదేశ్ నుండి 10 మంది విద్యార్థులకు ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) వంటి ప్రఖ్యాత ప్రపంచ సంస్థలలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం లభించింది.

- **ఆరోగ్యం:** అందరికీ నాణ్యమైన ఆరోగ్యం అనేది జగనన్న ప్రభుత్వ లక్ష్యం. ఈ లక్ష్య సాధనలో భాగంగా ఈ నాలుగేళ్లలో జగనన్న ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలను కల్పించింది. **అవి ఏంటంటే, 10,000 పైగా వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లు, 1,126 పిహెచ్‌సిలు మరియు 524 అర్బన్ క్లినిక్‌లు.**

    - ఆరోగ్య సురక్ష క్యాంపుల నిర్వహణ అనేది ఒక చరిత్ర. రాష్ట్రవ్యాప్తంగా **12,056 వైద్య శిబిరాల** ద్వారా సుమారు **3.79 కోట్ల మందికి స్క్రీనింగ్ పరీక్షలు** చేయబడ్డాయి. **6.4 కోట్ల మంది ప్రజలకు ఇంటి వద్దే ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించారు - ఇవన్నీ కూడా ఉచితంగా!**

- **కోవిడ్ 19 -** కోవిడ్ సమయంలో **దేశంలోనే అత్యంత వేగంగా మొదటి డోస్ వ్యాక్సిన్ అందించిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.** జగనన్న ప్రభుత్వం సృష్టించిన పటిష్టమైన గ్రామ/వార్డు వాలంటీర్ల వ్యవస్థ వల్లే ఇంటి వద్దకే అవసరమైన కోవిడ్ సేవలను అందించడం సాధ్యమైంది.

**మౌలిక సదుపాయాలు:** స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి అంటే సుమారు 72 సంవత్సరాల పాటు మన రాష్ట్రంలో కేవలం 6 ఓడరేవులు, 5 ఫిషింగ్ హార్బర్‌లు మరియు 11 వైద్య కళాశాలలు మాత్రమే ఉన్నాయి.

**జగనన్న అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో కొత్తగా 4 ఓడరేవులు, 10 కొత్త ఫిషింగ్ హార్బర్లు, 2 విమానాశ్రయాలు, 17 మెడికల్ కాలేజీలు, 3 IT SEZలను** నిర్మిస్తున్నారు. జగనన్న హయాంలో అభివృద్ధి అనేది పట్టణాలకే పరిమితం చేయకుండా, **గ్రామీణ మౌలిక సదుపాయాలపై** ప్రత్యేక దృష్టి పెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా **10,778 రైతు భరోసా కేంద్రాలు, 15,004 సచివాలయాలు, 10,000 వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు** ఏర్పాటు చేశారు. ఇంకో అడుగు ముందుకేసి పేదవాడి సొంతింటి కలను సాకారం చేయాలని రాష్ట్రంలోని నిరుపేదలకు **31 లక్షల ఇళ్ల పట్టాలు** ఇవ్వడమే కాదు, అందులో **22 లక్షల ఇళ్లు నిర్మాణాన్ని** పూర్తి చేస్తున్నారు.